నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 15 ఫిబ్రవరి 2023



ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమిషనర్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని మంగళవారం వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, సిబ్బంది ఎలా వైద్యం అందిస్తున్నారని ఆసుపత్రిలోని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్య చికిత్సలు అందించాలని డాక్టర్లకు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆస్పత్రి సూపర్ ఇండెంట్ డాక్టరు మిర్జా బెగ్, డాక్టర్లు వీణ కుమారి ,జయ ప్రసాద్ లు ఉన్నారు.

రింగురోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణం చుట్టూ నాలుగు వరుసల రింగ్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రింగ్ రోడ్డు చుట్టూ 22 కిలో మీటర్లు కారులో తిరిగారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువు లోపు ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆర్ఎస్ కన్ స్ట్రక్షన్ అధికారులను ఆదేశించారు. పనుల్లో అలసత్వం పనికిరాదని తెలిపారు. చౌరస్తా, రింగ్ రోడ్డు డివైడర్ మధ్యలో రెండు పక్కలా చెట్లు పెంచాలన్నారు. ప్లాంటేషన్ పనులను పర్యవేక్షించాలని గజ్వేల్ గడా స్పెషల్ అధికారి ముత్యంరెడ్డిని ఆదేశించారు. ఆర్అండ్‌బీ ఈఈ సుదర్శన్ రెడ్డి, డీఈ రామక్రిష్ణ, గజ్వేల్ మునిసిపల్ ఛైర్మన్ రాజమౌళి, ఏజెన్సీ బృందం తదితరులు ఉన్నారు.

16న జాబ్ మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రాధిక మంగళవారం తెలిపారు. సుస్ లిర ఇన్ ఫ్రా ప్రాజెక్ట్ కంపెనీలో(35)ఉద్యోగాల కోసం 16న ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్ లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మార్కెటింగ్ ప్రమోటర్, టెలికాలర్ పోస్టులు 35 ఉన్నాయని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని, విద్యార్హతలు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ ఉత్తీర్ణులు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 16న నిర్ణీత సమయంలోగా నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010 లో సంప్రదించాలన్నారు.

పాటి మల్లన్న గుడి నిర్మాణానికి విరాళం అందజేత



నవ తెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని పాటి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచులు భూపాల్‌రెడ్డి, స్వామి గౌడ్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని తాటిపల్లి, అల్లాపూర్ గ్రామాలలో రూ.40 లక్షలతో చేపట్టే అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం పనులకు అధ్యక్షురాలు శైలజ, జెడ్పీటీసీ మీనాక్షి మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్, సర్పంచులు అంజిరెడ్డి నాగరాణి, ఎంపీటీసీ స్వపన్న, రైతుబంధు మండల అధ్యక్షుడు పరశురామ్ గౌడ్, నాయకులు నవాజ్ రెడ్డి, ఎల్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలగాణ-మనూర్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం మనూర్‌లో 50 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ జయశ్రీ మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు విఠల్‌రావుపాటిల్, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.


ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్

పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న మాతా శిశు సంరక్షణ 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పనులను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,కౌన్సిలర్ లు స్వప్న అభిషేక్ షేట్కార్, చాప్ట-కె సర్పంచ్ సంగమ్మ సంగప్ప, డీఈ విల్సన్, ఏఈ మిథున్ పాల్గొన్నారు.

20 నుంచి సంక్షేమ వసతి గృహాల్లో ఏఐఎస్ఎఫ్ నిద్ర



నవతెలంగాణ-బెజ్జంకి

ఈ నెల 20 నుంచి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులతో కలిసి నిద్ర కార్యక్రమం చేపడుతున్నట్టు ఏఐఎస్ఎఫ్ జిల్లాధ్యక్షుడు సంగెం మధు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించి విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వసతి గృహాల్లోని వార్డెన్లు వారంలో మూడు రోజులు హాజరవుతూ అన్ని రోజుల్లో హాజరైనట్టు ఇష్టారీతిన హాజరుపట్టికలో నమోదు చేసుకుంటున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థులకు పరీక్షల సమయం ఆసన్నమవుతున్న దృష్ట్యా వసతి గృహాల్లోని వార్డెన్లు అందరూ అందుబాటులో ఉండాలని సూచించారు.సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ పాల్గొన్నారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలి

- ధరణిలో వచ్చిన ఆర్జీలన్నింటినీ పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ నెల 17వ తేదీలోగా ఓటర్ కార్డుకు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ధరణి, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం, భూ సేకరణ, ఇండ్ల కోసం గతంలో సేకరించిన భూమి వివరాలు, తదితర అంశాలపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతీ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి మాడ్యుల్స్‌లో వచ్చిన ఆర్జీలన్నింటినీ పూర్తిస్థాయిలో పరిష్కరించి ఫిబ్రవరి 17లోపు కలెక్టరేట్‌కు పంపాలని ఆదేశించారు. నీమ్జ్, బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన భూసేకరణ త్వరగా పూర్తికావాలన్నారు. టీఎస్ఐఐసీ భూమి హద్దులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్నారు. గతంలో ఇండ్ల నిర్మాణం కోసం సేకరించిన భూ వివరాలను అందించాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ల్యాండ్ రికార్డ్స్ ఏడి అవినాష్ నాయక్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల జీవితాల్లో ఆత్మవిశ్వాసం నింపిన కేసీఆర్



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రైతు చాడ జైపాల్‌రెడ్డి అనారోగ్యంతో మరణించారు. మంగళవారం రూ.5 లక్షల రైతుబీమా ప్రొసీడింగ్ కాపీని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డితో కలిసి అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు అనూష, సంగీత, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కోఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, నాయకులు రాంరెడ్డి బాల్‌రెడ్డి, సాకలి శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పేదల కళ్లల్లో వెలుగులు

- ఆయా గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాల ప్రారంభం











నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర ప్రభుత్వం పేదల కళ్లల్లో వెలుగు నింపేందుకే కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తోందని 17వ వార్డు కౌన్సిలర్ షాహాజాదీ బేగం అన్నారు. మంగళవారం సదాశివపేటలోని 17వ వార్డులో కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అబ్దుల్ వాజిద్ జున్ను, మహమ్మద్ జమీల్, ఆర్ పి పద్మ, అబ్దుల్ జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం : గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. సర్పంచ్ దోమడుగు శంకర్, ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సద్ది ప్రవీణ, భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, మండల అధ్యక్షుడు హుస్సేన్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు నల్లవల్లి వార్డ్ సభ్యుడు ఫయాజ్ షరీఫ్, రామగౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ భాస్కర్, జైపాల్ ముదిరాజ్, గాండ్ల శ్రీనివాస్, తలారి బాలయ్య, యుగేందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కల్హేర్ : తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తుందని జెడ్పీటీసీ నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కల్హేర్ మండలం ఖానాపూర్‌బీ గ్రామంలో రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని రైతుబంధు అధ్యక్షుడు దుర్గారెడ్డి, సర్పంచ్ లక్ష్మి దేవయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. జెడ్పీటీసీ నరసింహారెడ్డి, రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి, వైద్య సిబ్బందిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఏక్నాతం, మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం, కంటివెలుగు టీం మెడికల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్, ఉపసర్పంచ్ బీఆర్ఎస్ నాయకులు సాయిలు, అంజయ్య, మల్లయ్య, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 167 మంది కి కంటి పరీక్షలు చేశామని వైద్య అధికారి రాధాకిషన్ తెలిపారు. మంగళవారం మండలంలోని వెంక ట్రావు పేట గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 167 మందికి కంటి పరీక్షలు చేశామన్నారు.ఇందులో 9 మందికి మోతిబిందు,ఇద్దరికి కంటిపై కొవ్వు ఉన్న ట్లు నిర్ధారించమన్నారు. 29 మందికి కంటి అద్దాలు, 21 మందికి అద్దాలు ఆడార్ కోసం పంపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ-ములుగు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ లింగారెడ్డి, డాక్టర్ అలేఖ్య అన్నారు. ములుగు మండలం బహిలింపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బాధితులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపసర్పంచ్ కనకయ్య వార్డు మెంబర్లు, కొమురవెళ్లి టెంపుల్ మాజీ డైరెక్టర్ అయిలేష్ యాదవ్ , ఏఎన్ఎం మీనా రమాదేవి ఆసియా, ఆశాలు మంగ రేణుక అనిత ప్రవీణ అంజలి భారతి లలిత గ్రామస్తులు పాల్గొన్నారు.

నాసిరకం సరుకులు అమ్ముతున్న..

నేషనల్ మార్ట్‌పై చర్య తీసుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మానిక్
- నేషనల్ మార్ట్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన

నవతెలంగాణ-సంగారెడ్డి

నాసిరకం సరకులు అమ్ముతున్న నేషనల్ మార్ట్‌పై చర్య తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. నాసిరకం సరుకులు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తూ మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని నేషనల్ మార్ట్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసిరకం సరకులు అమ్ముతున్న నేషనల్ మార్ట్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ(ఎం) ఆందోళనతో ఫుడ్ఇన్స్పెక్టర్, మున్సిపల్ అధికారులు స్పందించారు. జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ నేషనల్ మార్ట్‌ను సందర్శించారు. డ్రై ఫ్రూట్స్, కోడి గుడ్లు శాంపిల్స్ సేకరించారు. వాటిని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపిస్తున్నామని ఫుడ్ఇన్స్పెక్టర్ తెలిపారు. ఇప్పటికే నేషనల్ మార్ట్ నుంచి రెండుసార్లు శాంపిల్స్ సేకరించామని తెలిపారు. రిపోర్ట్ వచ్చినాక యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. కల్తీ వస్తువులు అమ్మి వినియోగదారులను మోసం చేస్తే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

సీజ్ చేస్తున్నామని మున్సిపల్ అధికారుల హడావుడి

నేషనల్ మార్ట్ ఎదుట సీపీఐ(ఎం) ఆందోళనతో సంగారెడ్డి మున్సిపల్ అధికారులు స్పందించారు. నేషనల్ మార్ట్‌లో వస్తువులు తనిఖీ చేశారు. నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేస్తున్నామన్నారు. వినియోగదారులను, సిబ్బందిని బయటకు పంపించి షటర్స్ మూసివేశారు. రూ. 5 వేలు ఫైన్ వేస్తున్నామని మున్సిపల్ అధికారులు ప్రకటించారు. అక్కడికి వచ్చిన మున్సిపల్ అధికారులు వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని సీపీఎం నాయకులు అన్నారు. రత్నదీప్ పేరుతో అనుమతులకు దరఖాస్తు చేసి నేషనల్ మార్ట్ పేరుతో నడిపిస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు పి.అశోక్, నల్లబల్లి రమేష్, ప్రవీణ్, మహేష్, దాసు, కృష్ణ, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆకునూరు శివారు రుద్రాయపల్లిలో బేడ బుడగ జంగాలు, గంగిరెద్దులవారికి మంగళవారం ఎమ్మెల్యే ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్మించిన 21 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు బీమా, రైతు బంధు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్,వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్,వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచ్ చీపురు రేఖ,తహసీల్దార్ ఎస్.కే ఆరిఫా, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉళ్ళెంగల ఏకానందం, ముస్త్యాల బాల నరసయ్య, మండల అధ్యక్షులు అనంతల మల్లేశం, ఎంపీటీసీ తౌట సుధారాణి,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గూడూరు బాలరాజు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటికొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల కన్వీనర్ అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

వికలాంగుల కన్వీనర్, హుస్నాబాద్ పట్టణానికి చెందిన పేరాల నర్సిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం సతీష్ అన్న అభిమాన సంఘం అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ రూ.5 వేలు దహన సంస్కారాలకు అందించారు. కార్యక్రమంలో అభిమాన సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, పచ్చిమట్ల జగదీష్ ,బత్తుల రాజు, సబ్బని శ్రీదేవి, కైత నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ సందర్శన

నవతెలంగాణ- కొండాపూర్



మల్లేపల్లి ఎస్సీ హాస్టల్‌లో గ్యాస్ సిలిండర్ లీక్ అయి పెద్ద మంటలు చెలరేగాయి. వంట మనిషికి గాయాలు కావడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ 'ప్రభుత్వం ప్రతి ఎస్సీ హాస్టళ్లకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసింది. ఈ నిధులతో మల్లేపల్లిలో బాలికల ఎస్సీ హాస్టల్‌లో ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. ఈ నిధులను ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు మహేష్, మాజీ అధ్యక్షులు బాబురావు ఉన్నారు.

కంటి వెలుగు పేదలకు వరం

నవతెలంగాణ-కల్హేర్



కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరంలాంటిదని సిర్గాపూర్ ఎంపీడీవో సుజాత అన్నారు. మంగళవారం సిర్గాపూర్ మండలం గైరాంత్‌కుంట తండా, కిషన్‌నాయక్ తండాలలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆమె సందర్శించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, పీహెచ్ఎన్ నిర్మల, మండల హెల్త్ సూపర్‌వైజర్ సుగుణ, శాంతకుమారి, క్యాంపు మెడికల్ ఆఫీసర్ అరవింద్, గణేష్, సీహెచ్ఓ గాలన్న, అర్థమార్టిస్ట్ సరిత, ముదాసిర్, ఎంపీహెచ్ఏ మెయిల్ తార సింగ్, రామ్ చందర్, ఏఎన్ఎంలు కవిత, కృష్ణవేణి, గంగమణి, శ్రీలత, సుజాత, క్యాంపు డీఈవో ప్రవీణ్, గంగాధర్, సర్పంచ్ శంకర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి గోవింద నాయక్ చౌహన్, రాంజీనాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-పుల్కల్

బీఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తమ ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. చౌటకూర్ మండలం వెండికోల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త యాదిరెడ్డి తండ్రి లింగారెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. అతనికి మెరుగైన వైద్యం కోసం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌ను కలిశారు. వెంటనే ఆయన స్పందిస్తూ మంగళవారం రూ.లక్ష ఎల్‌వోసీ పత్రాన్ని వారికి అందజేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్టిపు వీరారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతారంలో పాఠశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, సర్పంచ్ ఎడ్ల శంకర్, ప్రధానోపాధ్యాయులు సాబేర్ అలీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయనను సీఐటీయూ మండల నాయకులు కృష్ణ, సుధాకర్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, సుధాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవలాల్ మహరాజ్ జయంతి



నవతెలంగాణ-నారాయణఖేడ్

సంత్ సేవాలాల్ మహరాజ్ 284 వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు అలిగే జీవన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ సేవలు అణగారిన వర్గాలకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, జడ్పీటీసీ రాజురాథోడ్ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై పర్యవేక్షణ



నవ తెలంగాణ-వట్ పల్లి

వట్‌పల్లిలో వెంకట కాజాదర్గా ఉత్సవాలు ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో జోగుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు వట్‌పల్లి ఎస్సై అంబర్యాతో కలిసి ట్రస్టు నిర్వాహకులతో కలిసి మంగళవారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రాకపోకలకు సంగారెడ్డి, నారాయణఖేడ్ ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సీఐ కోరారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ కోసం కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ మంగళవారం 13వ వార్డు కౌన్సిలర్ వేణుపాల్‌రెడ్డి కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వేణు పాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీలకు సంక్షేమం కోసం కమ్యూనిటీ హాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో బి రామకృష్ణ, ఎం యాదగిరి, బి వీరస్వామి, బి సంజీవ, బి లక్ష్మీనారాయణ, సాయి కుమార్,ఎం శేఖర్, పవన్ కళ్యాణ్, చింటూ తదితరులు ఉన్నారు.

వందశాతం పన్ను వసూలు చేయాలి



- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ నెల 28వ తేదీలోగా వందశాతం పన్నులు వసూలు చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడీలు, డీఎల్‌పీఓలు, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గం ఎంపీఓలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రెటరీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈజీఎస్‌లో పని కల్పించాలని అడిగిన వారికి 15 రోజుల్లోగా పని కల్పించాలన్నారు. తడి పొడి చెత్త అమ్మకంతో గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూరాలని తెలిపారు. ట్యాంకర్ ద్వారా మొక్కలకు వాటరింగ్ చేయాలన్నారు. వైకుంఠధామాలు, వైకుంఠ రథాలు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాల చుట్టూ బయోఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసరా పింఛన్లకు అర్హత ఉన్న ఎవరు మిస్ కావొద్దన్నారు. అర్హత గలవారిని గుర్తించి వెంటనే వారి దరఖాస్తులను ఎంపీడీవోలకు పంపాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. నర్సరీలలో వందశాతం జర్మినేషన్ కావాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇండ్లనే టార్గెట్..

నవతెలంగాణ-కొమురవెల్లి

తాళం వేసిన ఇండ్లనే టార్గెట్ చేస్తూ ఒకే రోజు మూడు ఇళ్లలో దొంగలు బీభత్సం సృష్టించిన సంఘటన మండలంలోని గౌరయపల్లిలో సోమవారం రాత్రి జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన నీల కనకయ్య కొమురవెల్లి జాతరలో హెూటల్ నిర్వహిస్తుంటాడు. మంగళవారం ఉదయం ఇంటికి వచ్చిచూసే సరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. అందులో ఉన్న 70 తులాల వెండి వస్తువులు, 25 గ్రాముల బంగారు నగలు దొంగలు ఎత్తుకెళ్లారు. గ్రామంలోనే మరో వ్యక్తి తాడూరి బాలయ్య ఇంటికి తాళం వేసి తన కొడుకు ఇంటికి వెళ్లాడు. తిరిగి ఉదయం ఇంటికి వచ్చే సరికి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లో ఉన్న 50 తులాల వెండి, రూ.20 వేల నగదు ఎత్తుకెళ్లారు. కరుణాకర్‌రెడ్డి ఇంటి ముందర ద్విచక్ర వాహనాన్ని ఉంచి ఇంట్లో నిద్రిస్తుండగా దొంగలు ఎత్తుకు పోయారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్లూస్ టీంతో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. రెండు వారాలుగా కొమురవెల్లి జాతరలో జేబుదొంగలు పట్టుబడుతున్నారు. వారిపై కేసులు నమోదు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలిస్తున్నారు. పక్కనే ఉన్న గ్రామంలో మూడు ఇళ్లలో దొంగతనాలు జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు రాత్రిపూట గ్రామాల్లో పెట్రోలింగ్ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

ముద్దాయిపేటలో ముమ్మరంగా మురికి కాల్వల నిర్మాణం

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండల పరిధిలోని ముద్దయిపేట గ్రామంలో మంగళవారం మురికి కాల్వలు, సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పుల్కల్ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ మాట్లాడుతూ ముద్దాయిపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. తమ అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహాయ సహకారాలతో ముద్దాయిపేటను జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంగమేశ్వరుడికి వెండి నాగాభరణం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణ పరిధిలోని శ్రీ సంగమేశ్వర మందిరం భక్త బృందం సౌజన్యంతో 3.5 కేజీల వెండి నాగాభరణాన్ని పూజారులు జి. మోహన్రావు, నారాయణ రావులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో భక్తులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

పదిలో ప్రణాళికాబద్ధంగా చదవాలి: డీఈవో

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



పదో తరగతిలో ప్రణాళికాబద్ధంగా చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణరావుపేట మండలం మల్యాల, జక్కాపూర్, గుర్రాలగొంది గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో రాబోయే వార్షిక పరీక్షలకు ప్రిపరేషన్ గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం మన ఊరు - మన బడి నిర్మాణ పనులు, మధ్యాహ్న భోజనం, వంటశాలను పరిశీలించినారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వర్గల్



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వేలూరు గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. వేలూరు గ్రామానికి చెందిన బగ్గీ చంద్రయ్య (62) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇతనికి ఇద్దరు భార్యలు, ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. అందరికీ వివాహాలు జరిగాయి. చంద్రయ్య కుమారుడు గజ్వేల్ నివసిస్తున్నాడు. కరోన సమయంలో చంద్రయ్య మొదటి భార్య మరణించింది. రెండో భార్యతో తరచూ గొడవ పడ్డారు. ఇటీవల తన రెండో భార్య అతన్ని వదిలి వెళ్లిపోయింది. ఇంట్లో ఒక్కడే ఉంటూ మద్యానికి బానిసైయ్యాడు. మంగళవారం తన పెద్ద కూతురు నాగేశ్వరికి ఫోన్ చేసి నేను చనిపోతున్నాను అని చెప్పారు. కూతురు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గౌరారం ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

భవనాల యజమానులు సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించాలి

నవ తెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక పరిధిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణదారులు మున్సిపల్ యాక్ట్ ప్రకారం సెట్‌బ్యాక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అన్నారు. భవన నిర్మాణ అనుమతులు కూడా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15వ వార్డులో సెట్ బ్యాక్ లేకుండా చేపడుతున్న ఓ నిర్మాణాన్ని అడ్డుకుని 2 ఫీట్లు వెనక్కి సెట్ బ్యాక్ చేశామన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా మున్సిపల్ అనుమతులు తీసుకోవడంతో పాటు సెట్ బ్యాక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఇందుకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే మున్సిపల్ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవ తెలంగాణ-మిరుదొడ్డి



బాధిత కుటుంబానికి బీజేపీ నాయకులు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కన్న రాములమ్మ కుటుంబాన్ని రుద్రారం గ్రామంలో పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ప్రమాణ సందడి షురూ..

నేటి నుంచి 17వ తేదీ వరకు అలరించనున్న సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో ప్రతియేటా నిర్వహించే మూడు రోజుల సాంకేతిక, సాంస్కృతిక, యాజమాన్య (టెక్నో, కల్చరల్, మేనేజ్మెంట్ ఫెస్ట్) పండుగ నేటి నుంచి 17వ తేదీ వరకు అలరించనున్నది. ఈ విషయాన్ని ఫెస్ట్ చైర్మన్ డాక్టర్ పి. త్రినాథరావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.ప్రమాణ-2023 ప్రచారంలో భాగంగా విద్యార్థులు భారీ కారు ర్యాలీని, ఫ్లాష్ మెల్లను నిర్వహించడంతో పాటు పలు కళాశాలలకు కరపత్రాలు, గోడపత్రికలను పంపినట్టు కన్వీనర్ వివరించారు. ఇప్పటికే పలు సాంకేతిక కార్యక్రమాలు, వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ డీజీపీ, ఐఈటీఈ అధ్యక్షుడు ప్రొఫెసర్ వి. గుణశేఖర్ రెడ్డి ప్రారంభ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రమాణ-2023ను లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు.

గాలిపటాల పండుగ, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, సంప్రదాయ నృత్యాలు, ర్యాంప్ వాక్, కార్నివాల్, ఆటో ఎక్స్ పో, బీట్ బాక్స్, విద్యార్థులతో స్కిట్లు, పలు ప్రదర్శనలు, ప్రముఖ గాయకుల పాటలు, ఎల్ఎం బ్యాండ్ తో పాటు మనదేశంలోనే పేరొందిన డీజే లాస్ట్ స్టోరీస్, ప్రపంచ ప్రసిద్ధ డీజే థర్మల్ వంటివి ఈ మూడు రోజుల ఫెస్ట్ లో ఆహూతుల జోష్ పెంచనున్నట్టు ఆయన వివరించారు.గీతం విద్యార్థులతో పాటు జంట నగరాల చుట్టుపక్కల నుంచి, ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా ఈ ఫెస్ట్ లో పాల్గొనడానికి ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నారని, దాదాపు ఇరవై వేల మంది పాల్గొననున్నట్టు కన్వీనర్ తెలియజేశారు.

విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- డివిజన్ కార్యాలయం ముందు మధ్యాహ్న విరామ సమయంలో ధర్నా
- విద్యుత్ ఆర్టిజన్ డివిజన్ అధ్యక్షులు రఘు



నవతెలంగాణ-పటాన్ చెరు

విద్యుత్ శాఖలో ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని విద్యుత్ ఆర్టిజన్ డివిజన్ అధ్యక్షులు రఘు ఆరోపించారు. హెచ్ 82 యూనియన్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు మంగళవారం పటాన్‌చెరు విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట డివిజన్ పరిధిలోని ఆయా మండలాల విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు మధ్యాహ్నం విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈ రమేష్ చంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిజన్ కాకుండా మిగిలి పోయిన 136 కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించాలన్నారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ వర్తింపచేయాలన్నారు. అదేవిధంగా 2022 ఏప్రిల్ నుంచి పీఆర్సి అమలు చేయాలని, ఇతర చట్టపరమైన సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి మౌలానా. శ్రీశైలం. సుధాకర్ పాల్గొన్నారు.

కులాంతర వివాహాలను ప్రోత్సహిద్దాం

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో కులాంతర జంటల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-సంగారెడ్డి

'కుల, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలి. కుల నిర్మూలనకు పాటుపడాలి' అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. ఈ నెల 14 ప్రేమికుల రోజు సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో 'కులాంతర వివాహితుల ఆత్మీయ సమ్మేళనం' సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ 'ప్రపంచంలో ఏ దేశంలో లేని దుర్మార్గమైన, సాటి మనిషిని మనిషిగా చూడలేని కుల వ్యవస్థ భారత దేశంలో ఉన్నది. దాన్ని రూపుమాపేందుకు కులాంతర వివాహాలు ఒక సాధనం' అని అన్నారు. దేశంలో కుల నిర్మూలన కోసం అంబేద్కర్ చూపిన అనేక మార్గాలలో ఒక ముఖ్యమైన మార్గం కులాంతర వివాహాలు అని అన్నారు. నేడు కులాంతర వివాహాలు చేసుకున్నవారు వెలివేయబడుతున్నారని, ఇది దుర్మార్గమని మండిపడ్డారు. సమాజం అండలేక, కుటుంబం ఆదుకోక నానా అవస్థలు పడుతున్నారన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించి, అండగా నిలబడడంలో విఫలం చెందాయని మండిపడ్డారు. వారికి ప్రత్యేక ప్రోత్సహకాలు అందించాలన్నారు. సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడానికి చేయూత నివ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక సమానత్వం, ఆర్థిక సమానత్వం కోసం నేటి యువత పోరాడాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్, దత్తు, నాయకులు సుమన్ భానుతేజ, కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులు శృతి రాజు, బాలమని మైపాల్, లావణ్య అనిల్ హాజరయ్యాయి. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న వారిని శాలువాతో సన్మానించారు. కేవీపీఎస్ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందోల్ మండల కురుమ సంఘం అధ్యక్షుడిగా సంగమేశ్వర్

నవతెలంగాణ జోగిపేట





తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అందోల్ మండల అధ్యక్షునిగా కంసన్పల్లి గ్రామానికి చెందిన సంగమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కమిటీ సమావేశం జోగిపేట లోని ఉన్ని సహకార సంఘం ఆవరణలో నిర్వహించి, నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా మురళి, గోపాల్, సహాయ కార్యదర్శిగా పరువయ్య, సంయుక్త కార్యదర్శిగా రాములు, కోశాధికారిగా కృష్ణయ్య, సలహాదారుగా కుమార్, కార్యనిర్వాహక సభ్యులుగా వెంకటయ్య, ప్రభాకర్, నర్సింలు, శివశంకర్, ప్రభు, అంజమ్మ, అమృత తదితరులు ఎన్నుకున్నారు. మండల యూత్ కమిటీకి ఎన్నికలు నిర్వహించి, ఎన్నికున్నారు. మండల అధ్యక్షునిగా రమేష్, ఉపాధ్యక్షులుగా మల్లేశం, అశోక్, కార్యదర్శిగా కిష్టయ్య, సహాయ కార్యదర్శిగా విఠల్, కోశాధికారిగా చెన్నయ్య, సలహాదారుగా మల్లేశం, కార్యనిర్వక సభ్యులుగా రమేష్, చిన్న రాములు, వెంకటేశం, అశోక్, కృష్ణ తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికల కమిటీ చైర్మన్ గా జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, ఎన్నికల కమిటీ అధికారిగా భూమయ్యలు వ్యవహరించి కమిటీలను ప్రకటించారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కోహీర్



భార్య పుట్టింటికి వెళ్లిందని జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి కోహీర్ ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోహీర్ మండలంలోని మనియార్‌పల్లి గ్రామానికి చెందిన ఎంకెపల్లి జయరాజ్ (34) మర్పల్లి మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన నవనీతతో 2013లో వివాహం అయ్యింది. అయితే అప్పటి నుంచి సజావుగా సాగిన వారి సంసారంలో గత కొంత కాలంగా గొడవలు తలెత్తి భార్య నవనీత పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో జీవితంపై విరక్తి చెందిన జయరాజ్ తన ఇంట్లో సోమవారం ఎవరు లేకపోవడంతో, ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

జోగిపేటలో ర్యాలీ

నవతెలంగాణ జోగిపేట




పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు జోహార్లు అర్పిస్తూ మంగళవారం రాత్రి జోగిపేట లో దళిత సంఘాల అధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మొగులయ్య, రాజు, పరిపూర్ణ, సంతోష్, గోపాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-తొగుట



ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకులు నవీన్ తండ్రిని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ప్రమాదంలో గాయడిన విషయం తెలుసుకొని మంగళవారం గజ్వేల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించారు. జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి,విజయ్ పాల్ రెడ్డి,టీపీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రేపక తిరుపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మున్నూరు కాపు యువత మండల అధ్యక్షునిగా సతీష్ కుమార్ ఎన్నిక



నవతెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీ మున్నూరు కాపు యువత మండలి కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్సిపాలిటీ అధ్యక్షులుగా బాదే సతీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా భాదే అరుణ్,బాదే ప్రశాంత్, గుండం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా గుండం శ్రీనివాస్, సహాయకార్యదర్శులుగా సంఘసాని నరేష్, పిల్లి భాస్కర్, బదే వెంకటేష్, పిల్లి భాస్కర్, కోశాధికారిగా పిల్లి శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పిల్లి సంతోష్ కుమార్, భుజంగం సాయికుమార్, నాయిని నవీన్ కుమార్, పిల్లి నరసింహులు, సంఘసాని క్రాంతి,కొండ మారుతి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండం శంకర్, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, సహాయ కార్యదర్శి బాదే బాలరాజ్, కాపు పట్టణ అధ్యక్షులు సంఘసాని నర్సింగరావు నాయకులు పిల్లి వెంకటరమణ, పిల్లి భూమేష్, కొండా శ్రీకాంత్, ఆకుల సుధాకర్, ఆకుల అర్జున్, పిల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట రైతు వేదికలో రైతులకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

ప్రస్తుతం వరి పంటలో వచ్చే పురుగులు, తెగులు యాజమాన్య పద్ధతుల గురించి మండల వ్యవసాయ అధికారి సతీష్ రైతులకు వివరించారు. నిజాంపేట రైతువేదికలో మంగళవారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నార్లాపూర్, తిప్పనగుళ్ల గ్రామాలలో పలు రైతుల పంట పొలాలను సందర్శించడం జరిగిందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో వరి పంటకు మోగి పురుగు ఎక్కువ ఆశించి నష్టపరిచాయన్నారు. రైతులు వరి పంటకు సిఫారసు చేసిన మేరకు యూరియాను దఫదఫాలుగా వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఏఈవో కావేరి రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ కొమ్మాట చంద్రం, పిఏసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, లక్ష్మీనర్సిములు, కిష్టారెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం

ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ద్వార సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రం వద్ద క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సైకిల్‌పై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ ద్వార గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. చిన్న చిన్న జబ్బులకు గ్రామంలోనే ఉన్న సబ్‌సెంటర్‌లోనే బీఎంఎస్ డాక్టర్‌ల ద్వార చికిత్సలు చేయడానికి అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్, ఎంపీవో లక్ష్మీనర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, కార్యదర్శి రూపాగౌడ్, ఏఎం, డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడి టీచర్లుతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల జాతర పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ- పాపన్నపేట

ఏడుపాయల జాతర సమీపిస్తున్నందున ఏడుపాయలలో పనులను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవెంద రెడ్డిలతో కలిసి ఏడుపాయలలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్నాహక ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయం ప్రాంగణం పరిశీలించి, పరమశివుని విగ్రహ ఏర్పాటుకు బండరాళ్ళపై వేసే స్టేజి పటిష్ఠంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు, మెదక్ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి సూచనల మేరకు మహాశివరాత్రి సందర్భగా ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించే ఏడుపాయల జాతరకు జిల్లా నలుమూలల నుంచే గాక పొరుగు జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకొనుటకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో చక్కటి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 17వ తేది నుంచే భక్తులు వచ్చే అవకాశ మున్నందున ఆలోపే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులకు రోజు వారీగా, షిఫ్ట్ వారీగా విధులు కేటాయించామని వారంతా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలాలు, స్నానమాచరించి షవర్లు, స్నాన ఘట్టాల దగ్గర అప్రమత్తంగా ఉంటారన్నారు. అదేవిధంగా వీఐపీల రాక, భక్తుల దర్శనం క్యూ లైన్, ప్రసాదం క్యూ లైన్, చెప్పుల స్టాండ్ వంటి ప్రాంతాలలో పోలీసు శాఖ సమన్వయంతో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మెదక్ ఆర్.డి.ఓ.ను ఆదేశించామన్నారు. దైవ కార్యంగా ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ వెంట సీఈఓ శైలేష్, ఆర్.డి.ఓ. సాయి రామ్, నీటిపారుదల ఈఈ శ్రీనివాస్ రావు, డిఎస్పీ సైదులు, ఆలయ ఈఓ సార శ్రీనివాస్, చైర్మన్ బాలా గౌడ్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు రజిని, సర్పంచ్ సంజీవ రెడ్డి ఆలయ ధర్మకర్తలు తదితరులు ఉన్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

ప్రగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను శరవేగంతో పూర్తి చేయాలని, పునాది బ్రిగ్ స్థాయిలో పనులను ఈ నెలాఖరులోగా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డిలతో మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, బ్లాక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో 1,072 ఇండ్ల నిర్మాణం చేపట్టగా ఇంతవరకు 561 గృహప్రవేశాలు జరిగాయని, నిర్మాణాలు చివరి దశలో ఉన్న మరో 404 గృహాల పనులకు కూలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని నెలాఖరులోగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సూచించారు. పునాది, బ్రిక్ స్థాయిలో ఉన్న మిగతా నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. జర్నలిస్టు ఇండ్ల మధ్య నిర్మిస్తున్న డ్రైనేజి పనులు త్వరితగతిన పూర్తి చేసి రోడ్డును చదును చేయాలన్నారు. నిర్మాణాలు పూర్తైన వాటికి విద్యుత్ సౌకర్యం కల్పించుటకుగాను నిధులు మంజూరు చేస్తామని, వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కాగా రామాయంపేటలో 304 ఇండ్లు, నిజాంపేట మండలం కల్వకుంట్ల, చెల్మెడ, నందిగామలో నిర్మాణంలో ఉన్న 152 ఇండ్లను కూడా ఈ నెలాఖరు నాటికీ పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పాపన్నపేట మండలం బాచారం నిర్మిస్తున్న 72 ఇండ్ల సివిల్ పనులను మార్చి నాటికి పూర్తి చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నాణ్యతలో రాజీపడవద్దని, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట పంచాయత్ రాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ ఈఈ పాండురంగా రావు, మునిసిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్, తహశీల్దార్ శ్రీనివాస్, ఏజెన్సీ పాల్గొన్నారు.

నిజాంపేట రేషన్ షాపులో ముక్కిన బియ్యం




నవతెలంగాణ-నిజాంపేట

భారత ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రజా పంపిన వ్యవస్థను ఏర్పాటుచేసి వాటి ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నది. మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని గ్రామాలలో రేషన్ షాపులలో పూర్తిగా ముక్కిన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని మండలంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముక్కిన బియ్యాన్ని కనీసం కుక్కలు కూడా ముట్టడం లేదని వాటిని ప్రజలు ఎలా తింటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదాం అధికారులను నిలదీస్తే మేము ఏమి చేయలేమని ప్రభుత్వం ఎలా పంపిస్తే మేము అటువంటి బియ్యాన్ని సరఫరా చేస్తామని అధికారులు సమాధానాలు చెప్తున్నారని రేషన్ షాప్ డీలర్ తెలిపారు. ఎప్పుడు చూసినా మెదక్ జిల్లాకే ముక్కిన బియ్యం సరఫరా చేస్తారని మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో మాత్రం నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన



నవతెలంగాణ-చిలిపిచేడ్

దీర్ఘకాలిక వ్యాధులపై హెల్త్ క్యాంపు ద్వారా ఎంఎల్ హెచ్ పి స్వప్న ఏఎన్ఎం పెంటమ్మలు అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామంలో సైకిల్ ర్యాలీ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 30 సంవత్సరాలు పైబడిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. హెల్త్ మేళాలో భాగంగా పాఠశాల విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ తొక్కడం వల్ల, యోగ చేయటంతో అనేక అవయవాలకు ఎక్సర్సైజ్‌లాగా ఉపయోగపడి పలు వ్యాధుల నిర్మూలనకు ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత కాలంలో ఇలాంటి వ్యాధులు 18 సంవత్సరాల పైబడిన వారికి కూడా షుగర్ వ్యాధి వస్తుందని. తినే ఆహార లోపాల వల్లే ఇలాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. 9 సంవత్సరాల నుంచి 19సంవత్సరాల వయసున్న వారికి క్యాన్సర్ నిర్మూలన , హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి రోగులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సౌందర్య, కరుణ పాల్గొన్నారు.

హీరో సరికొత్త జూమ్ స్కూటర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ టౌన్

మారుతున్న కాలనుగుణంగా హీరో మోటార్ సంస్థ నూతన టెక్నాలజీతో కూడిన జూమ్ స్కూటర్ 110 సీసీని మెదక్ పట్టణంలోని న్యూ వాసు మోటార్స్ షో రూంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా స్కూటీని నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా యువతను ఆకట్టుకునే విధంగా స్టైల్ టెక్నాలజీతో రూపు దిద్దుకుందన్నారు. మంచి కలర్స్‌తో పాటు, మన్నిక భద్రత, విశ్వసనీయత, ఇంధన ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో దీటుగా ఉందన్నారు. వాహన ప్రియులకు నెంబర్ వన్‌గా ఉన్న హీరో సంస్థ మరొక నూతన టెక్నాలజీతో జూమ్ స్కూటీని అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం అధినేత బండ నరేందర్, జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ అధ్యక్షులు యం.మున్సిపల్ కౌన్సిలర్లు సమియొద్దీన్, ఆర్కే శ్రీనివాస్, వసంత్ రాజ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్ నాయకులు లింగ రెడ్డి, జుబేర్ అహ్మద్, సెల్స్ మేనేజర్ రాకేష్ , షోరూం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



తల్లితండ్రులే ప్రత్యక్ష దైవం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తల్లితండ్రులే ప్రత్యక్షదైవమని వారిని గౌరవంతో పూజించాలని వేద పండితులు పేర్కొన్నారు. మంగళవారం మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామ శివారులో గల ద జైన్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్కూల్ డైరెక్టర్ దక్షిణామూర్తి ఆధ్వర్యంలో తల్లితండ్రుల పాదపూజ దినోత్సవం సందర్భంగా తల్లితండ్రుల పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్లోని విద్యార్థుల తల్లితండ్రుల పాదపూజ చేయడంతో పాటు వారికి జ్ఞాపికలను అందజేశారు. చిన్న నాటి నుంచే విద్యార్థులు తల్లితండ్రుల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు. కనిపించే దేవుళ్లే తల్లితండ్రులని వారిని ఎల్లప్పుడూ పూజించాలని సూచించారు. సనాతన హైందవ ధర్మం ప్రకారం ప్రతి ఒక్కరూ తల్లితండ్రులను పూజించాలన్నారు. కార్యక్రమంలో వేద పండితులు తల్లితండ్రుల గురించి వైశిష్టతను విద్యార్థులకు చిన్నారులకు తెలిసే విధంగా పాదపూజ చేయించి పాదాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో జైన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు. పాదపూజ కార్యక్రమంతో స్కూల్లో పండగ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పాదపూజ కార్యక్రమానికి వచ్చిన తల్లితండ్రులకు స్కూల్ నుండి జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులకు చదువుతో పాటు తల్లిదండ్రులపై గౌరవం పెంచేందుకు తల్లిదండ్రులకు పాదపూజలాంటి అధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంపై స్కూల్ యాజమాన్యంకు సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేశ్ ముదిరాజ్ అభినందనలు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో జాతర ఉత్సవాలు జరపాలి

తహసీల్దార్ చరణ్ సింగ్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి జాతర ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్, తహసిల్దార్ చరణ్ సింగ్‌లు అన్నారు. మంగళవారం పేటలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని భవనంలో నిర్వహించిన ఆయా శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. బండ్ల ఊరేగింపు రోజు పరిసర గ్రామాల ప్రాంత ప్రజలు ఎడ్లబండ్ల నిర్వాహకులు ప్రజలందరూ కూడా జాతర విజయవంతం చేయడానికి సహకరించాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేలా అందరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వికాస్ ఆర్ఐ ప్రభాకర్, ఆలయ కమిటీ చైర్మన్ పద్మ బాపురాజు, సర్పంచులు, ఆలయ కమిటీ బాధ్యులు అలుగుల సత్యనారాయణ, ప్రకాష్ శంకర్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, కొత్తపేట శంకరయ్య, సీతారామారావు. తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్లకు నివాళులు





నవతెలంగాణ-నిజాంపేట

భారతదేశ వీర జవాన్లు కాశ్మీర్ బార్డర్‌లో ఉగ్రవాద దాడిలో 2019 వ సంవత్సరంలో దాదాపు 40 మంది వీర జవాన్‌లు మరణం పొందగా వారి మరణాన్ని స్మరించుకొని మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ తమ్మలి రమేష్ మాట్లాడుతూ భారతదేశ సరిహద్దులో దేశ ప్రజలను కాపాడడంలో వీర జవాన్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు, దేశ ప్రజలందరూ వారి సేవలను కొనియాడారు అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రతాప్, ఉప సర్పంచ్ కొమ్మాట బాబు, ప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎంపీటీసీ తమ్మలి రమేష్, జాల పోచయ్య, పప్పుల కిష్టారెడ్డి, సిద్ధరాంరెడ్డి రాజగోపాల్, నాగరాజు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్, సామల మహేష్, పంజా బాలరాజ్,పాల్గొన్నారు

నవతెలంగాణ-వెల్దుర్తి : దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలో చేరిల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అంగన్వాడి కేంద్రాల చిన్నారులతో పాటు ఉపాధ్యాయులు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం మాట్లాడారు 2019 ఫిబ్రవరి 14న జమ్ము కాశ్మీర్ పుల్వామా ప్రాంతంలో వీర జవాన్లపై మూకుమ్మడిగా దాడి చేసి పొట్టన పెట్టుకోవడం జరిగిందన్నారు. ఆ దాడిలో 43 మంది జవాన్లు దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించారన్నారు. అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించామన్నారు. అమరవీరులు మనకోసం మళ్లీ పుట్టాలని కోరుకుంటున్నామన్నారు. అంగన్వాడి టీచర్లు దేవలత, లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు

నవతెలంగాణ-చేగుంట : పుల్వామాలో దాడి అమరులైన వీర జవన్ సైనికులకు చేగుంట మండలం చిన్నశివనూర్ గ్రామంలో మంగళవారం స్థానిక సర్పంచ్ కొటారి అశోక్, పంచాయతీ కార్యదర్శి ఎల్లంలు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాక స్వామి, పంచాయతీ కార్యదర్శి ఎస్ ఎల్లం, వార్డు సభ్యులు కోటరి శ్రీనివాస్ ,కుమ్మరి స్వామి, అంగన్‌వాడీ టీచర్లు, సీఏ, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

ముదిరాజుల కమ్యూనిటీ హాల్ ప్రారంభం

అసంపూర్తిగా ఉన్న భవనాలకు నిధులు మంజూరు చేస్తా : ఎంపీ



నవతెలంగాణ-చేగుంట

సీఎం కేసీఆర్ అన్ని కులాలను ప్రోత్సహిస్తు, కులాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో మంగళవారం ముదిరాజుల సంఘ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, పద్మశాలి సంఘ భవనలు అసంపూర్తిగా ఉండడంతో వాటికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మహిళా గ్రూపు సంఘాల సభ్యులతో మాట్లాడారు. గ్రామంలో ఎన్ని పొదుపు సంఘాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. చందాయిపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ కేతకి భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి పంచమ వార్షికోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు రామ గౌడ్, సర్పంచ్ సంతోష్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్లు కొండల్ రెడ్డి, మేకల పరమేష్, ముదిరాజ్ సంఘం నాయకులు స్వామి కుమార్, ఎం.ఎల్లం, దుర్గయ్య, నాగరాజు, గంగాధర్, రమేష్ కుమార్, ఎస్సీ కమ్యూనిటీ అధ్యక్షులు బాల్ శివయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, నాయకులు అశోక్ రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాణిక్ రెడ్డిని గెలిపించాలి

రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజరి



నవతెలంగాణ-నర్సాపూర్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజరి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలంలోని మోడల్ స్కూల్, ఆవంచ, రుస్తుంపేట, బంజారా నగర్ తదితర పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డికి మద్దతుగా టీఎస్ యుటిఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుంచి విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు లేక నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల వల్లే ఇటీవల షెడ్యూలు రావడం జరిగిందన్నారు. పాఠశాలలో నియామకాలు లేకపోవడంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని ఆరోపించారు. వారికి సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలన్నారు. ధనిక రాష్ట్రమని చెబుతున్న తెలంగాణలో ఒకటో తేదీన వేతనాలు పొందలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు ,మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పద్మారావు, జిల్లా కార్యదర్శి రవి, మండల ప్రధాన కార్యదర్శి నాగుల్ మీరా, మండల కమిటీ సభ్యులు రమేష్ రాజు, కె.వి.ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలి

ఎంపీపీ జంగం శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. పెద్ద శంకరంపేట లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఆరోగ్య మేళాలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, తప్పనిసరిగా ప్రతిరోజు వ్యాయామం చేయాలని ఆయన సూచించారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వికాస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, చిలపల్లి సర్పంచ్ ప్రకాష్, పీహెచ్సీ సిబ్బంది సాయిలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం ఫిబ్రవరి 14న మెగా హెల్త్ మేళ కార్యక్రమాన్ని ఎంఎల్‌హెచ్ పి సంధ్య, ఏఎన్ఎం అనురాధల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 14 తారీఖున "మెగా హెల్త్ మేళ " నిర్వహించారు. గుండె జబ్బులు, బీపీ, షుగర్లు, పెరగకుండా ఉండడం కోసం సైకిల్‌తో ర్యాలీ నిర్వహించడం జరిగిందదన్నారు. అందులో భాగంగానే ప్రైమరీ ఉపకేంద్రంలో బీపీ షుగర్లు పరీక్షలు నిర్వహించి రోగులకు టాబ్లెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు బండారి అనిత, కొమ్మాట బాలమణి, బండారి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

280 రోజులకు చేరిన నిరుపేదల ధర్నా

మరోవైపు అధికారుల లబ్దిదారులతో సమావేశాలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

డబుల్ బెడ్‌రూంల పంపిణీలో నిరుపేదలకు కాకుండా ధనికులకు పంపిణీ చేసి పేదలకు అన్యాయం చేశారనే డిమాండ్‌తో పేదలు చేపట్టిన ధర్నా ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికి సుమారు 280 రోజులు దాటుతుంది. దాంతో డబుల్ బెడ్‌రూం విషయంలో వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో అధికారులు లబ్దిదారులతో సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం 72 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించింది. కాగా మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ చేపట్టగా విస్తరణలో ఇండ్లు కోల్పోయారు. అలాంటి వారికి డబుల్ బెడ్‌రూంల పంపిణీలో ప్రాదాన్యతను ఇచ్చి ఇండ్లను మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. నిర్మించిన 72 ఇండ్లలో 40 ఇండ్లను బాదితులకు ఇవ్వగా మిగిలిన 32 ఇండ్లను నిరుపేదలకు కేటాయించారు. దాంతో ఇండ్ల పంపిణీలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరిగిందంటూ పేదలు సుమారు 280 రోజుల నుంచి ధర్నా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నారు.మంగళవారం తహశీల్దార్ కార్యాయలయంలో లబ్దిదారులు, బాధితులు, నిరుపేదలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. దాంతో తమకు ఎలాంటి ఇంటి స్థలం కూడా లేదని తమకు ఎలాగైనా డబుల్ బెడ్‌రూం ఇండ్లనే కేటాయించాలని ధర్నా చేపడుతున్న నిరుపేదలు అధికారుల ముందు తెలిపారు.

వరి పంట పొలాలను సందర్శించిన ఏడీఏ



నవతెలంగాణ-చేగుంట

ఈ యాసంగి వరి పంటలో వచ్చు కాండం తోలుచు పురుగు (మోగి పురుగు) రైతులు మెలకువలు పాటించాలని రామాయంపేట వ్యవసాయ సంచాలకురాలు వసంత సుగుణ అన్నారు. చేగుంట మండలంలోని ఉల్లి తిమ్మాయి పల్లీ గ్రామంలో మంగళవారం వరి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో వరి పంటలో కాండం తొలుచు పురుగు (మొగి పురుగు), ఆర్మీ వామ్ ఉధృతి గమనించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని శోభారాణి, రైతులు రామచంద్రం, లచయ్య తదితరులు పాల్గొన్నారు.

మోగి పురుగు అగ్గి తెగుళ్ల నివారణకు చర్యలు

వ్యవసాయ అధికారి ఆశాకుమారి



నవతెలంగాణ-మెదక్ రూరల్

జిల్లాలో వరిపంటపై ప్రస్తుతం మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని. నివారణకు అవసరమైన అన్ని రకాల చర్యలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు తెలియజేస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశాకుమారి మాట్లాడుతూ. చీడపీడలు ఆశించిన దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుతం మొగి పురుగు ఎక్కువగా వరిపంటపై ఆశిస్తోందని నివారణకు రైతులు అవసరమైన సస్యరణక్షణ చర్యల గురించి తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న వారు కర్టాఫ్ హైడ్రో క్లోరైడ్ మందును 400 గ్రాములు ఎకరానికి, క్లోరాంట్రిని పోల్ 60 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని రైతాంగం తప్పకుండా వ్యవసాయ అధికారులు సూచించిన మందులను మాత్రమే పిచికారి చేయాలని ఈ సందర్భంగా ఆశాకుమారి కోరారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, రైతులకు ఎప్పటికప్పుడు తగు సలహాలు, సూచనలు అందచేస్తూ వరిలో వచ్చే చీడపీడలపైన అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శేఖర్, పట్టణ రైతులు అంజయ్య శ్రీధర్, రాములు, చంద్రశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిజావ అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వాళ్ళు అందజేసిన రాగి జావను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల రాజేంద్ర మాట్లాడుతూ రాగి జావను పిల్లలకు అందించడం సంతోషకరమన్నారు. పాఠశాల విద్యా కమిటీ ఎస్ఎంసి చైర్మన్ ఎలా సాయిబాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద, ఉపాధ్యాయులు మాట్లాడుతూ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వాళ్లకు ప్రాథమిక పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
బుధవారం 15 ఫిబ్రవరి 2023



అమర సైనికులకు నివాళి



నవతెలంగాణ-మర్కుక్

జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా దాడిలో అమరలైన సైనికులకు మర్కుక్‌లో మంగళవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షులు టి.రమేష్ గుప్తా మాట్లాడుతూ దాడిలో వీర మరణం పొందిన 40 మంది అమర సైనికుల అశాయాల కోసం యువత ముందుకు సాగాలన్నారు. పాకిస్తానీ ఉగ్రమూకల దాడిలో వీరమరణం పొందిన అమరజవానుల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట అంజనేయులు,ఎస్ఎంసీ చైర్మన్ అచ్చంగారి ఎంగోండ, లింగ సత్యనారాయణ, కానమైన ఎంగొండ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, తదితరులున్నారు.

గుర్రాల గొందిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామంలో మంగళవారం రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు సర్పంచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సహకారంతో గ్రామంలో మట్టి రోడ్లు అన్ని సీసీ రోడ్లు పోయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే కేసీఆర్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలకృష్ణ, ఎంపీటీసీ హరీష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, ఎంపీడీవో మురళీధర్ శర్మ బాల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్‌పేట గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన పరమాండ్ల ఐలయ్య మరణించాడు. పేద కుటుంబ పరిస్థితి మంత్రి హరీష్ రావుకు వివరించారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం కింద రూ.5,000 నగదు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలా రాజేంద్ర, ఎంపీటీసీ జాజల-సుమలత చందు, గ్రామ సీనియర్ నాయకులు ఎం.డీ. కమాల్ షరీఫ్, మాజీ సర్పంచ్ కోనేటి సత్యం, రంగు రాజు గౌడ్, గంప రాంచందర్ రావు, తత్తరి రామచంద్రం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పరమాండ్ల మల్లేశం, బండోజు బాలాచారి, గౌరయపల్లి రాజమౌళి, ఈశ్వరయ్య ఇటుకలపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



- సిద్దిపేటలో గోపులాపూర్ ఆదర్శం
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

నారాయణరావుపేట మండల పరిధిలోని గోపులాపూర్ గ్రామంలో మంగళవారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి పాల్గొన్నారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ ఫామ్ తోటలో చీడపురుగు సోకి చెట్లు రోగాలు పడుతున్నాయని, ఎలుకలు, పందుల బెడద ఎక్కువగా ఉందని దీనివల్ల చెట్లు ఎండిపోతున్నాయని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని ఆయిల్ ఫామ్ సాగు మంత్రి హరీశ్‌రావు సహకారంతో సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్నారన్నారు. ఆయిల్ ఫామ్ సాగు తక్కువ ఖర్చు ఎక్కువ లాభం ఉంటుంది కాబట్టి రైతులు ఎప్పటికప్పుడు అధికారుల సలహాలు సూచనలను తీసుకుంటూ వాటిని సస్యరక్షణ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సిద్దిపేట జిల్లాలోని గోపులాపూర్ 170 ఎకరాలు పైగా సాగు చేయడం చాలా సంతోషకరమని ఇంకా రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుక్మవ్వ, నాయకులు రాజు, ఆయిల్ ఫామ్ జిల్లా కో ఆర్డినేటర్ శంకర్, హార్టికల్చర్ అధికారి భాస్కర్ రెడ్డి , ఏఈవో నాగార్జున, బాల్ రెడ్డి రైతులు , పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన పత్తి రవి అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.30వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణయాదవ్, గ్రామ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, గజ్వెల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్,ఉపసర్పంచ్ పత్తి ఆంజనేయులు తదితరులున్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని బీజేపీ కౌన్సిలర్లు, నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పీఏ మహేష్‌కు వినతి పత్రం అందజేశారు. డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపులో రీ సర్వే చేసి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, మ్యాదరబోయిన వేణు యాదవ్, నియోజకవర్గ కో కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, నాయకులు కోమటి సత్యనారాయణ, వంగర మల్లేశం, అక్కు శ్రీనివాస్, పోలోజు రవీందర్, బోగ మహేష్ పాల్గొన్నారు.

నర్సాయపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో 1వ వార్డులో సర్పంచ్ బద్దిపడగ లలితా కృష్ణారెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల ఎల్లయ్య, వార్డు సభ్యులు తలారి సరిత, ముస్త్రాల శ్రీనివాస్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనిగరం.సత్యనారాయణ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ దేవరాజుల చంద్రయ్య, నాయకులు మంతెన బాల్ రెడ్డి, మంతెన తిరుపతి రెడ్డి, తలారి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానతో.. సుస్తీకి చెక్

- ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్య సేవలు
- మంత్రి హరీశ్‌రావు కృషితో పట్టణంలో 5 బస్తీ దవాఖానలు



నవతెలంగాణ-సిద్దిపేట

పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని, మందులను కూడా ఉచితంగా అందించడం కోసం పట్టణంలో బస్తీ ఆసుపత్రులతో పేద ప్రజల సుస్తీకి చెక్ పెడుతున్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రి అంటే నమ్మకం పెరిగేలా, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ఆ దిశగా ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కార్పోరేట్ స్థాయిలో కల్పిస్తూ... మరో వైపు బస్తి ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్య సేవలను అందిస్తున్నారు. సిద్దిపేటకు 5 బస్తి దవాఖానాలు మంజూరు కాగా, ఇప్పటికే మూడు బస్తీ దవాఖానాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన బస్తీ దవాఖానాను బుధవారం మంత్రి హరీష్‌రావు ప్రారంభించనున్నారు. మరొకటి టీహెచ్ఆర్ నగర్‌లో నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 13 లక్షలతో నిర్మించిన బస్తి దవాఖాన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నది. బస్తి దవాఖానాలో 59 రకాల రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన బస్తి దవాఖానాతో ఇందిరమ్మ కాలనీ, రేణుక నగర్, లింగారెడ్డి పల్లి, బరాహిమామ్, ఇమామ్ బాద్, నర్సాపూర్ ప్రజలకు వైద్యం అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

- జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ, సంక్షేమానికి పెద్దపీట వేసిందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయినీ తరుణి మహిళా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు లక్కిరెడ్డి విజయ శుభాకార్ రెడ్డి అధ్యక్షతన జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థల్లో తమకు సముచిత స్థానం ఇచ్చిందన్నారు. సీపీ శ్వేతా మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా, మహిళలకు అండగా అనేక చట్టాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు అవగాహనతో ముందడుగు వేయాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల మాట్లాడుతూ వనితలు అన్నింటా రాణిస్తున్నారని, అలాంటి వారిని ఇతరులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్థానిక 4 వార్డ్ కౌన్సిలర్ కవిత సంపత్ రెడ్డి మహిళలను సన్మానించారు. నృత్యం, యోగా, ఏకపాత్రాభినయ ప్రదర్శనలు ఆకట్టుకోగా, మహిళలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో దేవకిదేవి, బీసీ అభివృద్ధి అధికారిణి సరోజ, సెట్విన్ జిల్లా సమన్వయకర్త అమీన, కౌన్సిలర్ బాల్ లక్ష్మి, శోభ, సంఘం ప్రతినిధులు కళాకిరణ్, ఉమా సురేశన్ రెడ్డి, వనజ, అనిత, స్వప్న, నీరజ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక ప్రభుత్వం



- సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట

రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్‌ది పక్కా రైతుల వ్యతిరేక ప్రభుత్వమని సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, అత్తు ఇమామ్, సూర్య వర్మ దేవులపల్లి యాదగిరి, చంద్రశేఖర్ అన్నారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాలని, విద్యుత్ బిల్లులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు నోటికొచ్చినట్లు అబద్దాలు చెప్పి ప్రజలను మోసగిస్తున్నారన్నారు. రైతులకు విద్యుత్‌ను అందిస్తున్నట్లు మాయమాటలు చెబుతున్నారని, కానీ రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందచేయడం లేదని మండిపడ్డారు. విద్యుత్‌ను సరఫరా చేయకపోవడంతో రైతులు వేసిన పంటలకు నీరందక ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్‌ను సరఫరా చేయాలంటూ రైతులు రోడ్డెక్కి నిరసన తెలువుతున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదని, అధికారంలో ఉన్నామని అహంకారంతో రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్‌కు అన్ని వర్గాల నుంచి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రైతులు అన్ని వర్గాల ప్రజలు బాగుపడాలని ఉద్దేశంతోనే ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం లక్ష్మి, కలిముద్దీన్, మార్క సతీష్ గౌడ్, తప్పెట శంకర్, బిక్షపతి, బర్మా రామచంద్రం, గణేష్, రాములు, దాస అంజయ్య, సయ్యద్ అతీక్, గ్యాదరి మధు, స్వప్న, వంగరి నాగరాజు, అనిల్, మున్నా, అజ్జుయాదవ్, గయాజుద్దీన్, హస్సుద్దీన్ పాల్గొన్నారు.

లబ్ధిపొందిన వారే లడాయి చేస్తున్నారు

- ప్రతిపక్షాలు వంచన చేరి ఆరోపణలు
- ప్రజావాణిలో దరఖాస్తు చేసిన వారు కూడా లబ్ధి పొందిన వారే
- సిఎం కేసీఆర్ వల్లే గ్రామాభివృద్ధి
- నర్సన్నపేట గ్రామస్థుల స్పష్టీకరణ



నవతెలంగాణ-మర్కుక్

గ్రామంలో అన్ని విధాలుగా లబ్ది పొందిన వారే, ప్రతి పక్షాల వంచన చేరి పనికట్టుకొని లడాయి చేస్తూ, అసత్యప్రచారాలు చేస్తూ, అధికారులకు అవాస్తవాల వినతిపత్రాలను అందజేస్తున్నారని నర్సన్నపేట గ్రామస్థులు అవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ తమ గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. కొందరు అన్ని విధాలుగా లబ్ది పొంది, స్వార్థ ప్రయోజనాల కోసం కాలుకు బలపం కట్టుకుని అధికారుల



చుట్టూ తిరుగుతూఅసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. గ్రామంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. అభివృద్ధి అడ్డుకోవడానికి గ్రామంలో అలజడి సృష్టించి, అసత్యప్రచారాలు చేయడం తగదని హితవు పలికారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. గ్రామంలోని కొందరు వ్యక్తులు కాంగ్రెస్ , బీజేపీ కండువాలు కప్పుకుని బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ కృష్ణవేణి భర్త శ్రీశైలం కూడా మూడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తీసుకున్నాడని, ప్రజావాణిలో దరఖాస్తు చేసిన ప్రతి వ్యక్తి లబ్ది పొందిన వారేనన్నారు. పొంతనలేని మాటలతో గ్రామాన్ని ప్రజాప్రతినిధులను బదనాం చేస్తున్నారని తెలిపారు. ప్రజావాణిలో చేసిన పిర్యాదులు అసత్యమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు నర్సన్నపేట గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని అసత్య ఆరోపణలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద గల స్విమ్మింగ్ పూల్‌ను మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులను ఆదేశించారు. వేసవి కాలం పూర్తయ్యేవరకు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 4 గంటల నుంచి 7 గంటల వరకు స్విమ్మింగ్ పూల్ పని చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. బేబీ పూల్‌ను శుభ్రం చేయాలని, వేసవి కాలంలో ఎక్కువగా పిల్లలు స్విమ్మింగ్ కు వస్తారు కాబట్టి బేబీ పూల్ శుభ్రంగా ఉంచాలని, స్విమ్మింగ్ పూల్‌లో ఉన్న గడ్డి ఎండిపోవడం వలన గడ్డి మార్చాలని ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్‌లో పబ్లిక్ టాయిలెట్‌లను తనిఖీ చేశారు. స్విమ్మింగ్ పూల్ ప్రారంభం అయ్యాక టాయిలెట్‌లు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మహేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.ం

లింగరాజు పల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన పోతరాజు సురేష్ కుటుంబానికి రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం పంపిణీ చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు బీజేపీ మండల అధ్యక్షులు పోతురాజు కిషన్ లబ్దిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పోతరాజు కిషన్ మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఆస్పత్రిలలో వైద్యం చేయించుకున్న ప్రజలు మీ గ్రామంలో ఉన్న బూత్ కమిటీ నాయకుల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గడ్డమీది స్వామి, సర్పంచ్ కెత కనకరాజు సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్ ,వార్డు సభ్యులు నాగరాజు, యాదమ్మ, బూత్ అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యకర్తలు మల్లేష్, సుధాకర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో దృష్టి లోప నివారణ

- ఎంపీపీ శ్రీదేవి చందర్రావు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

కంటి వెలుగు పథకంతో ప్రజలు దృష్టి లోప నివారణ జరుగుతుందని ఎంపీపీ శ్రీదేవి చంద్రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బండ చర్లపల్లి గ్రామంలో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దృష్టిలోపం నివారణ అరికట్టాలని ఉద్దేశంతో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారన్నారు. ప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఓఎస్‌డి బాల్ రాజు, సర్పంచ్ వీణ దశరథం, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఎంపీఓ హరి ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సమస్యలపై కేంద్రంపై ఒత్తిడి తేవాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బీసీల సమస్యలు పరిష్కారానికి కేంద్రంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్‌లు ఒత్తిడి తేవాలని కేంద్ర కమిటీ బీసీ విద్యార్థి గోదా అరుణ్ యాదవ్ అన్నారు. మంగళవారం బీసీ సమస్యలపై మాట్లాడారు. బీసీల సమస్యల పరిష్కారానికి కేంద్రంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ బీసీ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న బీసీలందరికి ధన్యవాదాలు తెలిపారు. బీసీల కోసం కులగణన చేయాలని 16 రాజకీయాల పార్టీల మద్దతు పలకాయన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి, చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీలకు ప్రజాస్వామ్యబద్దంగా విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాల్లో న్యాయం జరగలేదన్నారు. కులగణన చేయకపోతే కేంద్రంపై బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల నాయకులు వల్లపు నర్సింలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మపాలు అమృతంతో సమానం

- వైద్యాధికారి నాగరాజు



నవతెలంగాణ- దౌల్తాబాద్

అమ్మ పాలు అమృతంతో సమానమని దౌల్తాబాద్ వైద్యాధికారి నాగరాజు అన్నారు. మంగళవారం కేంద్రమైన దౌల్తా బాద్‌లోని నాలుగవ అంగన్వాడి పాఠశాలలో అన్నప్రాసన కార్య క్రమం అంగన్వాడి ఉపాధ్యాయులు బ్యాగారి ప్రతిభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ నాగరాజు కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు గంటలోపుగా పట్టించాలన్నారు. ప్రతి తల్లి తన పిల్లలకు ఆరు నెలల పాటు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని ఇవ్వాలని తెలిపారు. అదే మాదిరిగా అంగన్వాడి పాఠశాలలో అందించే ఆహార పదార్థాలను గర్భవతులు, పిల్లలు తప్పనిసరిగా తినాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందించే సేవల పట్ల చిన్నచూపు చూడరాదని ఆయన సూచించారు. గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడినట్లయితే వెంటనే ప్రభుత్వం ఆస్పత్రిలో వైద్య పరీక్షలను చేయించుకోవాలని ఆయన సూచించారు. ఫార్మసిస్టు ప్రభాకర్ కాలువ లక్ష్మి, నక్క సుమిత్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో వంద శాతం సాధించిన పాఠశాలలకు రూ.20 వేలు



10/10 జీపీఏ విద్యార్థులకు రూ.10 వేలు

ఎంపి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక

టెన్త్ పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల పరిధిలోని పాఠశాలలకు రూ.20 వేలు, 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు జిల్లా మంత్రి హరీశ్‌రావు అందజేయనున్నట్లు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గతేడాది పది ఫలితాల్లో సిద్దిపేట జిల్లా తెలంగాణలోనే నంబర్-1 స్థానంలో నిలిచిందని, ఈసారి కూడా నెంబర్-1 స్థానంలో నిలిచేలా ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడు శ్రమించాలన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత (కేసిఆర్) పాఠశాలలో "కెసిఆర్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్" పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, తామిద్దరం కలిసి తమ సొంత ఖర్చులతో ఈ డిజిటల్ కంటెంట్ పుస్తకాలను ముద్రించి పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ పుస్తకాల్లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగా వీడియో రూపంలో కావాల్సిన పాఠ్యాంశాలు ప్లే అవుతాయని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, ఎంఈఓజే ప్రభుదాస్, హెచ్ఎం గాజుల రామచంద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు పాల్గొన్నారు.

బయ్యారంలో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సీఎం కేసీఆర్ పాలనలో సామాన్యులకు సమన్యాయం జరిగేవిధంగా పరిపాలన కొనసాగిస్తున్నా రని గజ్వేల్ మండలం బయ్యారం సర్పంచ్ మ ద్దూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తూ రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పాడి సమృద్ధి కోసం పశువుల రోగనిర్ధారణ చేసి ఉచిత మందులు రైతులకు అందజేయడం జరిగిందన్నారు. పాడి సమృద్ధితో రైతులకు ఉపయోగం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ చైర్మన్ గనుప లక్ష్మారెడ్డి, రాంజీ, ఎంపీటీసీ అనురాధ, ఉప సర్పంచ్ గాలింక అరుగుల, గ్రామ పాలకమండలి సభ్యులు, గోపాలమిత్ర గౌరీ శంకర్, రాంబాబు, డాక్టర్ శ్వేత రమేష్ , సాయన్న, మహేందర్, తిరుపతి, చరణ్, రమేష్, శ్రీకాంత్ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

19న శివాజీ జయంతి ఉత్సవ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-నంగునూరు

బైక్ ర్యాలీనీ విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు కోరారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ యువత, విద్యార్థి సోషల్ మీడియా నాయకులు హరీశ్‌సేన ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు రంగధాంపల్లి చౌరస్తాలో ప్రారంభమై, బీజెఆర్ చౌరస్తా, పాత బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్ నుంచి నర్సాపూర్ చౌరస్తా, లాల్ కమాన్ మీదుగా వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద గల శివాజీ విగ్రహం వరకు శివాజీ జయంతి ఉత్సవ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందిని పేర్కొన్నారు. శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నంగునూరు మండలం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి పిఏ రాంచదర్ రావు, బీఆర్ఎస్వీ నాయకులు ఆకుబత్తిని రాము, గోవిందారం రవి, తప్పెట పర్శరాములు, దాసరి రమేష్, నార్లపురం రామ్మోహన్, గౌరబోయిన కిరణ్ బాబు, స్వామి, పాపిగారి నరేష్, కొండిల్ల రాజు, వడితం కిరణ్ యాదవ్, ఏలేటి అనిల్ రెడ్డి, పల్లెపు యాదగిరి, చింటూ, బన్నీ, చరణ్, సాగర్, మంకాల సారయ్య, ఆకుబత్తిని పవన్,రచ్చ సిద్ధు పెంబర్ల రమేష్, బెదురు నర్సింలు, గోవిందరాం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభించిన డీఎస్ఓ



నవతెలంగాణ-చేగుంట

మెదక్ జిల్లాలోని ఎక్కువ మంది రైతులు వరి పంటపై ఆధారపడ్డారని జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామం గొల్లపల్లి రోడ్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్ పరిశ్రమను మంగళవారం యజమానులు రాఘవ, నర్సింలు, కిరణ్‌లతో కలిసి డీఎస్ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాంతాలలో నీతి వసతులు, హల్దీ వాగు, మంజీరతోపాటు అధిక వర్షాలతో వరి ధాన్యం పండిస్తున్నారని, మెదక్ జిల్లాలోని ఎక్కువ మంది రైతులు వరి సాగు పంటపై ఆధారపడి బ్రతుకుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో ఉంటుందని, వ్యవసాయ ఆధారిత అధునాత సాంకేతిక ఆగ్రో పరిశ్రమ ఎంతో సంతోషమని, రైతులకు ఈ పరిశ్రమ మేల్కొల్పడం వల్ల ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీటీసీ వెంకటలక్ష్మి, సిద్ధి రాములు, రమేష్, నాగేష్,నాగభూషణం, హనుమయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి అయి ఉండి పద్మశాలిని కించపరచడం అమానుషం

మాటలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్.



నవతెలంగాణ-వెల్దుర్తి

పద్మశాలి అయి ఉండి పద్మశాలీలనే కించపరిచే విధంగా మాటలు అనడం ఎంతవరకు సమయసమని , నీచమైన మాటలను వెనుకకు తీసుకోవాలని వెల్దుర్తి మండల పద్మశాలీల సంఘం అధ్యక్షుడు గజం వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమక్షంలో మాట్లాడారు. రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు మాడియం బాబురావు మెదక్ జిల్లా పద్మశాలి అధ్యక్షులు మేకల జయరాం కుల సభ్యత్వం నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీన కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామానికి వెళ్ళగా అక్కడ ఉన్న పద్మశాలి కులస్తుడు తీవ్రమైన పదజాలంతో దూషించడం జరిగిందన్నారు. పద్మశాలి అయి ఉండి దూషించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు పద్మశాలీలందరూ ఐక్యంగా ఉండి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి గజం శ్రీనివాస్ గజం చంద్రకాంత్ నాగరాజ్ శ్రీకాంత్ మహేష్ సాయికుమార్ టీవీ గణేష్ నాగరాజు శ్రీనివాసులు పాల్గొన్నారు

నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

ఇటీవల పెళ్లి జరిగిన నూతన వధూవరులను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆశీర్వదించారు. చిన్న శంకరంపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీను కుమారుడు శ్రవణ్‌కు ఇటీవల వివాహం జరిగింది. మంగళవారం పెళ్లి కుమారుని స్వగృహంలో నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట జెడ్పీటీసీ మాధవి రాజు, మండల రైతు బందు కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అంజి రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏమ చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కారులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లేశం

నవతెలంగాణ-నంగునూరు

మత్స్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సిద్దిపేట మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లేశం అన్నారు. మంగళవారం మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డితో కలిసి మండలంలోని నర్మెట గద్దలాయ చెరువులో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన మత్స్య కార్మికులకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. మండలంలో నీటి విస్తీర్ణం పెరగడంతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్య కార్మికునికి సభ్యత్వం కల్పించాలని ఉద్దేశంతో వృత్తి నైపుణ్యంపై పరిక్షలు నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరు వృత్తిపై అవగాహన పెంచుకుంటే జీవనోపాధికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజీజ్, ఎంపీటీసీ శనిగరం బాబు, సొసైటీ అధ్యక్షుడు గట్టు లక్ష్మయ్య , ముదిరాజ్, సంఘం గ్రామ



అధ్యక్షుడు గట్టు బాలయ్య, నర్సింలు, గుట్టు శ్రీను కనకయ్య, సిబ్బంది సురేష్, బాబు, గిరి, ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్ రావు రాక కోసం బాధితుల ఎదురుచూపు

నవతెలంగాణ-సిద్దిపేట

నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య ఉన్నా, నేను ఉన్నాను అంటూ ధైర్యాన్ని ఇచ్చే వ్యక్తి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు వింటూ, వాటికి పరిష్కారమార్గాలు చూపిస్తూ ఉంటారు మంత్రి. ప్రజలకు ఒక భరోసాగా... ఒక పెద్ద దిక్కుగా ఉంటారు. కానీ ఈ మధ్య సుమారు 11 రోజుల పాటు నియోజకవర్గంలో ఎలాంటి పర్యటనలు చేయకుండా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా, ప్రజలకు దూరంగా ఉన్నారు. దీంతో నియోజకవర్గంలోని బాధితులు మంత్రి రాక కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రానికి ఆర్థిక శాఖ మంత్రిగా వ్యవహరిస్తుండడంతో, బడ్జెట్ సమావేశాలకు మంత్రి కీలకం కావడంతో, బడ్జెట్ రూపకల్పన కోసం హైదరాబాదులోనే తన సమయాన్ని కేటాయించారు. సుమారు 11 రోజుల తర్వాత నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -3 ప్రారంభోత్సవం, అభివృద్ధి కార్యక్ర మాలు, శంకుస్థాపనల ప్రారంభోత్సవాలతో మళ్లీ ప్రజలకు అందుబాటులోకి వస్తున్నారు. మంత్రికి పార్టీపరంగా ఎలాంటి బాధ్యతలు అప్పగించినా, ఎన్నికలప్పుడు నియోజకవర్గంలో బాధ్యతలు అప్పగించినా అక్కడ అభ్యర్థుల విజయం కోసం, పార్టీ అప్పగించిన కార్యక్రమాలను విజయవంతం చేస్తూ, సిద్దిపేట జిల్లా అభివృద్ధి కోసం మంత్రి కృషి చేస్తుంటారు. ఏ కాస్త సమయం దొరికినా పట్టణంలో ఉన్న తన కార్యాలయంలో ప్రజలను కలుస్తు వారి విన్నపాలు విని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. కానీ ఈ మధ్య సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు కుమారుడి వివాహం కోసం నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సుమారు 11 రోజుల పాటు దూరంగా ఉన్నారు. మంత్రి ఎప్పుడు వస్తే అప్పుడు తమ బాధలను చెప్పు కోవాలని నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా మహమ్మద్ ఖలీల్



నవతెలంగాణ- కొల్చారం

మైనార్టీ బీజేపీ మండల మోర్చా అధ్యక్షులుగా కొల్చారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీల్ ఎన్నికైనట్లు మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అనంతరం హమ్మద్ ఖలీల్‌కు మెదక్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాళ్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, రాష్ట్ర బీజేపీ నాయకులు రఘువీరా రెడ్డి సమక్షంలో నియామక పత్రం అందచేశారు. అనంతరం మహమ్మద్ ఖలీల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మైనారిటీ మోర్చా అధ్యక్షులుగా నియమించినందుకు బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువ మోర్చా అధ్యక్షులు హరీష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు రవికాంత్, రంగంపేట్ శక్తి కేంద్రం ఇంచార్జి వెంకటేశం, మండల సోషల్ మీడియా కన్వీనర్ సాయిని రామకృష్ణ, ఏగొండ, సత్యనారాయణ, జిల్లా బీజేపీ నాయకులు అంజగౌడ్, రవి, యాదగిరి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

నార్లాపూర్‌లో ప్రజాగోస బీజేపీ భరోసా

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లపూర్ శక్తి కేంద్రంలో ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి జిల్లా అధికార ప్రతినిధి నందరెడ్డి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మండల ఇంచార్జి నవాత్ రాజేంద్రప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నందరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ స్వలాభం కోసం కొన్ని కేంద్ర పథకాలను అడ్డుకొని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు, 370 జీవో, పుల్వామా దాడులకు ప్రతీకారం, ఇన్సూరెన్స్ తదితర పథకాల గురించి వివరించారు. అలాగే పుల్వామా అమరవీరులకు మండల శాఖ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, ఐటీ సెల్ జిల్లా కో



కన్వీనర్ అశోక్, కార్నర్ మీటింగ్‌ల ఇంచార్జి గజం రాజు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, శక్తి కేంద్రం ఇంచార్జి రెడ్డి నరేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకట్ గోపరి, బూత్ అధ్యక్షులు ధర్మా రెడ్డి, రెడ్డి పరుశరామ్ కరుణాకర్ రెడ్డి, నాయకులు బిక్షపతి, ఆంజనేయులు, రోషన్, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మండల బీజేపీ పరిశీలకులు రామకృష్ణ, మండల అధ్యక్షులు కోణం విట్టల్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

సీఎం కేసీఆర్ వైఫల్యాలను బీజేపీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని పెద్ద శంకరంపేట బీజేపీ పరిశీలకులు, ఖేడ్ పట్టణ అధ్యక్షుడు పత్రి రామకృష్ణ, పేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్‌లు అన్నారు. బీజేపీ చేపట్టిన ప్రజాగోస బీజేపీ భరోసా పేరుతో పేట మండల పరిధిలోని ఆరేపల్లి లో కార్నల్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యా రన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు గ్రామీణ స్థాయిలో పాటు బూత్



స్థాయి వరకు ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మంగలి కృష్ణ మండల నాయకులు అనిల్ బాబు, నాయక్, ఆర్ సాయిలు, బుగుడాల కృష్ణ, మేడి కుమార్, బీరాజీరావు, నగేష్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చేరాలి

నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చేరాలంటూ అధ్యాపకులు కోరారు. 2023-24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం ప్రిన్సిపల్ డాక్టర్ జీవన్ కుమార్ నేతృత్వంలో, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సీతారాములు సూచనతో కళాశాల అధ్యాపకులు వివిధ ప్రాంతాల



జూనియర్ కళాశాలలను సందర్శించారు. తమ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ ఎస్, హాస్టల్ వసతి, టైలరింగ్, మహిళా సాధికారత విభాగం, సర్టిఫికెట్ కోర్సులు మొదలైన వాటిని తెలియజేస్తూ తమ కళాశాలలో చేరాలని ప్రచారం చేశారు.

మృతుని నామిని వివరాల సేకరణ



నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బీమా పథకం ద్వారా రూ.5 లక్షలు అందించి కుటుంబానికి ధైర్యాన్ని నింపుతుందని సర్పంచ్ ఏలా రాజేంద్ర అన్నారు. రాజగోపాల్ పేట గ్రామంలో ఈ నెల 12న పరమాండ్ల ఐలయ్య అనారోగ్యంతో మరణించాడు. రైతు బీమాకు అర్హులైనందున గ్రామ సర్పంచ్ ఎలా రాజేంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పరమాండ్ల మల్లేశం, జాజాల చందు,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, తదితరులు మృతుని ఇంటికి వెళ్లి రైతు బీమా నామిని వివరాలను సేకరించారు.

జెర్సీలను ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 జెర్సీలను మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నిర్వాహకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మల్లికార్జున్‌లు మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కో ఆప్షన్ నెంబర్ సత్తన్న, క్రీడాకారులు రాజు, మహేష్, విజయ్, తిరుమల రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, బల్లు నాయక్ తండ గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో కుమారస్వామి పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్య పెంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, నజియా, టిఏలు పరశురాములు, సురేష్, వెంకటేష్ ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

శ్రీరాములపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రశాంత్



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుధగోని ప్రశాంత్‌గౌడ్‌ను మంగళవారం నియామకం చేసినట్లు మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యాక్షునిగా జాగిరి శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎడమల్ల శేఖర్, కోశాధిగారిగా జాగిరి శివ, ప్రచార కార్యదర్శిగా గడ్డం శశిధర్‌రెడ్డి, సోషల్ మీడియా ఇంఛార్జీగా వేముల శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా సుధగోని శ్రీధర్, అరవింద్, శ్రీనివాస్, రమేష్, శ్రీధర్, మ్యాకల రమేష్‌లను ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ పూర్వవైభవానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలు శ్రీనివాస్, బూర వీరేషం, చిట్యాల శ్రీనివాస్, బోయిని కొమురయ్య, లక్ష్మినారాయణ, రాచూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారారు. అక్బర్ పేట - భూంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓగా రాజశేఖర్, డీఈఓగా సాయి ప్రణీత్, హెచ్.ఎం.గా రేవంత్, ఉపాధ్యాయులుగా సాయినిఖిత, అభిషేక్, అరుణ్, మొదలైనవారు వ్యవహరించారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు

నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు సూచించారు. మంగళవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో 6వ రోజు కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల కంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు 2 కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు వెయ్యి మందికిపైగా కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. ఇందులో 277 మందికి వెంటనే అద్దాలు పంపిణీ చేశారని తెలిపారు.191 మందికి అద్దాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. 83 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని, త్వరలోనే వారికి ఆపరేషన్ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. యువత కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చేందుకు వృద్ధులకు ఆటో సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కంటి శిబిరం డాక్టర్ కిరణ్ కుమారి,



అప్తో మెట్రిస్ట్ సాయిలు, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, డాటా ఎంట్రీ ఆపరేటర్ జ్యోతి, ఏఎన్ఎం లక్ష్మీ,హెల్త్ అసిస్టెంట్ రాములు, అంగన్వాడి టీచర్లు స్వప్న, జ్యోతి, వీణా, ఆశా కార్యకర్తలు శారదా, రాజకళ, సునందా, పద్మ, భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ,సిఎలు సుధ,బుజ్జి, వీఆర్ఏలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే గ్రామాల అభివృద్ధి

బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే బాగుపడుతున్నాయని బీజేపీ సిద్దిపేట, జనగామ జిల్లాల అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి,ఆరుట్ల దశమంతా రెడ్డి అన్నారు. ప్రజా గోషా బీజేపీ భరోసా వీధి సమావేశాలలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాలకు ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వ నిధులే దొడ్డిదారిన తన సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క అవినీతి మరక లేకుండా ప్రభుత్వాన్ని నడిపిన ఘనత మోడీదే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు వడ్లకొండ



వెంకటేష్, కమలేష్, చేర్యాల మండల అధ్యక్షులు కాశెట్టి పాండు, జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి తోకల ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

హాత్ సే హాత్ జోడోయాత్రలో కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక

నవతెలంగాణ-మిరుదొడ్డి

దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతోనే హాత్ సే హాత్ జోడోయాత్రను నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో హాత్ సే హాత్ జోడోయాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశంలో బీజేపీ ఆలంబిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికే రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రను నిర్వహిస్తున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర ధరలు, గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్ని అంటాయని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వంలో పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంతో పాటు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి వర్గ విభేదాలు లేవని పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా కూడా కలిసి పని చేస్తామని



స్పష్టం చేశారు. కొంత మంది కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వాటిని ప్రజలు నమ్మవద్దని సూచించారు.

కేంద్ర పథకాలకు బీఆర్ఎస్ పింక్ కలర్లు

బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల పక్షాన కాదు, కమిషన్ల పక్షాన ఉంటుంది

చింతమడకకు రూ.10 లక్షలు, మిగతా గ్రామాలకు జీరో

బీజేపీ నాయకురాలు సినీ నటి జీవితా రాజశేఖర్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

కేంద్ర పథకాలు అన్ని బీఆర్ఎస్ పింక్ కలర్ వేస్తూ తమవిగా చెప్పుకోవడం సిగ్గుచేటని బీజేపీ నాయకురాలు సినీ నటి జీవితా రాజశేఖర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు, రాఘవపూర్, పెద్దలింగారెడ్డిపల్లి గ్రామాల్లో మండల అధ్యక్షులు మల్లమ్మగారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ పటిష్ట కొరకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కేంద్రం నుంచి ప్రజలకు అందుతున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని అలాగే కరోనా విపత్తు సమయంలో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కేంద్రం ఉచితంగా టీకాలను పంపిణీ చేసిందన్నారు. సిద్దిపేటలోని గ్రామాల్లో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ లాంటి పథకాలు ఇంతవరకు రాకపోవడం సిగ్గుచేటని, కేవలం చింతమడక గ్రామానికి రూ.10 లక్షల ను ఇచ్చి మిగతా గ్రామాలకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల పక్షాన కాకుండా కమిషన్ల పక్షాన ఉంటుందని, బీజేపీ తలపెట్టిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్



వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గం పాలక్ రాజేశ్వర్ రావు, దేశ్ పాండే ,రాష్ట్ర నాయకులు చొప్పదండి విద్యాసాగర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, శక్తి కేంద్ర ఇంచార్జ్ సురేష్ గౌడ్, తాడేపు శ్రీనివాస్, జనార్ధన్, కృష్ణ, భూపాల్ రెడ్డి, స్వామి, యోగేష్ కనకయ్య, బైతి తిరుపతి, సురేష్, గుర్రం మండల ప్రధాన కార్యదర్శి పిట్ల కనకయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలు దేశానికి ఆదర్శం

గజ్వేల్ జెడ్పీటీసీ డాక్టర్ పంగ మల్లేశం

నవతెలంగాణ- గజ్వేల్



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమం పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని గజ్వేల్ మండల జెడ్పీటీసీ డాక్టర్ పంగ మల్లేశం అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ముగిసిన శాసనసభలో ప్రతిపక్షాలకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, కేటీఆర్ మంచి సమాధానం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు గజ్వేల్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల అభివృద్ధి సాధ్యమ వుతుందన్నారు. 2023లో కూడా కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు.

ఆంజనేయస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ సహకార ఆంజనేయ స్వామిని మంగళవారం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దర్శించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌గా ఎన్నికైన సందర్భంగా కుటుంబ సమేతంగా ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆంజనేయ స్వామికి అభిషేకం .శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతము. నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సైక్లింగ్ ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ- చేగుంట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ భారత్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం అసంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన కోసం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు, ర్యాలీని ఎంపీపీ మా సుల శ్రీనివాస్ జండా ఊపి ప్రారంభించారు. ఎంపీటీసీ అయిత వెంక టలక్ష్మి, డాక్టర్ అనిల్ కుమార్, సిహెచ్ఓ కిషన్, ఫార్మసిస్ట్ పడగయ్య, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి, వైద్య సిబ్బంది పద్మ, సంపతి, అనిత, కిరణ్ కుమారి నర్సింలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

